# మంత్రి కొండా సురేఖను కలిసిన మేయర్ సుధారాణి



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హైదరాబాదులోని మంత్రి నివాస గృహంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నగరాభివృద్ధిపై పలు విషయాలు చర్చించారు..


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 28 ఏప్రిల్, 2024 | పేజీలు : 06


## లింగనిర్ధారణ పరీక్షలు చేసేవారిపై
# కఠిన చర్యలు తీసుకోవాలి



కలెక్టర్ భవేష్ మిశ్రా

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రయివేట్ ఆసుపత్రుల్లో లింగనిర్ధారణ పరీక్షలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ రామచంద్రరావు తో కలిసి జిల్లా స్థాయి కమిటి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగనిర్ధారణ పరిక్షలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో విస్తృత తనిఖీలు చేపట్టాలని లింగనిర్ధారణ పరీక్షలు చేసే కేంద్రాలపై కేసులు నమోదు చేసి శిక్షలు పడే విధంగా చూడాలన్నారు. గైనకాలజిస్ట్,రేయాలజిస్టులు వైద్య అధికారుల ద్వారా లింగనిర్ధారిత నిశేధిత చట్టాలపై అవగాహన కలింగించేందుకు శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అనుమతి లేనిదే ఆసుపత్రిలలో స్కానింగ్ మిషన్ల ను కొనరాదని వినియోగం చేయరాదని పేర్కోన్నారు.ఈ చట్ట అమలులో ఎన్జీవోల పాత్ర కీలకమని,వారిని భాగాస్వాములు చేసి ఆడపల్లల సంఖ్య తగ్గకుండ సమాజంలో జరిగే పరిణామలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్,డిపిఆర్వో శ్రీనివాస్,అదనపు వైద్యాదికారి కొమురయ్య,ప్రోగ్రాం అధికారి శ్రీదేవి,డిఎస్పీ సంపత్ రావు,డెమో అధికారి శ్రీదేవి,మారి ఎన్జీవో సదానందం తదితరులు పాల్గోన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత
# ఆచార్యను అభినందించిన ఎంఎల్ఏ

**ప్రజాపక్షం/పర్వతగిరి:** ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, సహస్ర మహోత్సవ సామ్రాట్, బతుకమ్మ తల్లి గ్రంథకర్త, విశ్వ కళా విరాట్ డాక్టర్ శాంతికృష్ణ ఆచార్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం హన్మకొండలోని వారి నివాసంలో ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. డాక్టర్ శాంతికృష్ణ ఆచార్య పర్వతగిరి మండలంలోని బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో సుమారు రూ. 100 కోట్లతో నిర్మించ తలపెట్టిన బతుకమ్మ తల్లి తొలి దేవాలయం నిర్మాణ నిమిత్తమై మే నెలలో అమెరికాలో పర్యటించనున్న వాషింగ్టన్ డీసీ వైట్ హౌస్‌లో వికాస వారి అంతర్జాతీయ ప్రోగ్రాంలో డల్లాస్‌లో గ్లోబల్ విశ్వకర్మ వారు నిర్వహిస్తున్న కాన్వికేషన్, సియటెల్‌లో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహోత్సవాల్లో, తెలుగువారి కార్యక్రమాల్లో పాల్గొని బతుకమ్మ తల్లి విశిష్టత విశ్వ వ్యాప్తం గావించనున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి నివాస గృహంలో డాక్టర్ శాంతికృష్ణ ఆచార్యను అభినందించి అమెరికా పర్యటన విజయవంతం కావాలని బతుకమ్మ తల్లి తొలి దేవాలయ నిర్మాణం వీలైనంత త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడానికి అన్ని విధాలుగా తెలంగాణ ప్రభుత్వం సహాయ సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి మాజీ సర్పంచ్ వంగాల వెంకటేశ్వర్లు, వర్ధన్నపేట నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.



## చినారికి మెరుగైన వైద్యం వార్త కథనంపై
# రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి స్పందన

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** ఈ చిట్టికి తల్లికి కష్టమొచ్చింది పత్రికలో వచ్చిన కథనంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తక్షణం స్పందించారు. అరుదైన రక్త క్యాన్సర్ బారిన పడిన చిన్నారి వేదపల్లికి మెరుగైన చికిత్సను అందించాని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సూచనల మేరకు చిన్నారి వేదవల్లికి తల్లి దండ్రులను సంప్రదిచి వైద్యాశాఖ అధికారులు మెరుగైన చికిత్స ను అందించడానిక ముందుక్చొన ఎంఎన్ జే క్యాన్సర ఆసుపత్రి వైద్యులు చిక్కిత్సను అందుచున్నారు. చిన్నారి వేదవల్లి కి ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య చికిత్సను అందించేందుకు అండగా నిలిచారు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో ఉంటున్న ఏ రఘు, ,మంజుల దంపతుల కుమార్తె వేదవల్లి అరుదైన క్యాన్సర్ తో పోరాడుతున్నారని పత్రికలో వచ్చిన కథనంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ తక్షణమ స్పందించారు. చిన్నారి వేదవల్లికి వచ్చిన అరుదైన క్యాన్సర్ నివారణఖు మెరుగైన చికిస్త్స ను అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అదికారులకు సూచించారు. మంత్రి గారి సూచనల మేదరకు చిన్నారి వేదవల్లి తల్లిదండ్రులను ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు సంప్రదించారు. మెరుగైన చికిత్స ను ప్రభుత్వం తరుపున ఉచితంగా అందిస్తామని భరోసా ను ఇచ్చారు . క్యాన్సర్ బారిన పడిన చిన్నారి వేదవల్లికి ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య చికిత్సను ఉచితంగా అందించేందుకు అండగా నిలిచారు. రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ.



## ఎంపి ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ
# సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు

ఎస్పి శ్రీ కిరణ్ ఖరే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలిసు కార్యాలయంలో జిల్లా పరిధిలోని డీఎస్పీలు, సిఐ లు, ఎస్సై లతో ఎస్పి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంత గ్రామాల్లోని ప్రజలు నిర్భయంగా ఓటు వేసే వాతావరణం కల్పించాలని, ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని పేర్కొన్నారు. అలాగే లాంగ్ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని ఎస్పి తెలిపారు. ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి, భాదితులకు న్యాయం చేకూర్చాలని, గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు. జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆయా వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్, సైబర్ క్రైమ్ డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, సుభాష్ బాబు, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల బద్ధశత్రువు బిజెపి ఓడించండి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** దళిత, గిరిజన, బలహీన వర్గాలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులను కాలరాస్తూ బలహీన వర్గాల బద్ధ శత్రువుగా నిలిచిన మతోన్మాద బీజేపిని అధికారానికి దూరంగా ఉంచాలని, పూలే అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయాలని చేతివృత్తిదారుల సమన్వయ కమిటి రాష్ట్ర కన్వీనర్ ఎంవీ రమణ, కేవీపీఎస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్‌లు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని గాయత్రి గార్డెన్స్‌లో పూలే అంబేద్కర్ జనజాతర జిల్లా సదస్సు జరిగింది. సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జనజాతర జిల్లా సదస్సుకు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎదునూరి మదార్‌లు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా స్కైలాబ్‌బాబు, ఎండీ అబ్బాస్‌లు హాజరై మాట్లాడుతూ మనుస్మృతి వారసులుగా ఉన్న బీజేపి చిత్తుచిత్తుగా ఓడించడం ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపి 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని కర్ణాటక బీజేపి ప్రకటించడాన్ని సామాజిక శక్తులు గుర్తు పెట్టుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్కటి అమలుచేయలేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మాట ఏమైందని ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఈ జిల్లా సదస్సులో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, టీపీఎస్‌కె జిల్లా కార్యదర్శి సాంబరాజు యాదగిరి, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు చందు నాయక్, సింగారపు రమేష్, ఐద్వా జిలా కార్యదర్శి ఇర్రి అహల్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, సీఐటీయూ జల్లా నాయకులు సుంచు విజేందర్, సామాజిక సంఘాల నాయకులు, వృత్తి సంఘాల నాయకులు మైలారం వెంకటేశ్వర్లు, దేవేందర్, యాదగిరి, సంధ్య, సందీప్, లక్ష్మి, చంద్రకళ, పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రలోభాలను నివారించేందుకు గట్టి నిఘా



**ప్రజాపక్షం/రాయపర్తి:** ఎన్నికల్లో ప్రలోభాలను నివారించేందుకు గట్టి నిఘా ఉంచాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ. దిలీబన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోనీ కిష్టాపురం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెక్ పోస్ట్ లో తనిఖీ చేయు నిఘా సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఏవైనా ఎన్నికలకు సంబందించిన డబ్బు,మద్యం, గిఫ్ట్స్ తరలించినా వెంటనే అధికారులు సీజ్ చేయాలనీ సూచించారు. ఎన్నికలకు సంబందించిన పోటీ చేయు అభ్యర్థులు ఖర్చులు ఎప్పటికప్పుడు జమ రిజిస్టర్ లో నమోదు చేయాలనీ కోరారు. అనుమతులు పొందిన వాహనాలను మాత్రమే ప్రచారానికి ఉపయోగించాలని తెలిపారు. అనుమతులు లేకుండా అభ్యర్థులు సభలు, ర్యాలీలు నిర్వహించ రాదని,నిబంధనలు అతిక్రమిస్తే ఎన్నికలు చట్టాలు అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రమోహన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శస్త్ర చికిత్సకు ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నగరం తండా గ్రామానికి చెందిన నునావత్ సరిత తలలో శాస్త్ర చికిత్స జరిగింది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుపేద కుటుంబం అయిన సరిత కుటుంబానికి డాక్టర్ మోహన్ నాయక్ 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సరిత ఆరోగ్య పరిస్థితి నీ అపోలో హాస్పిటల్లో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ గేమ్సింగ్ రాజు రమేష్ రవి తదితరులు ఉన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** కేంద్ర ప్రభుత్వం అందించే సంత్ కబీర్, నేషనల్ హ్యాండ్ లూమ్ అవార్డు 2023 కొరకు దరఖాస్తులను కోరడ జరుగుతుందని జిల్లా చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

చేనేత రంగంలో విశేష కృషి చేస్తున్న చేనేత కార్మికులు, డిజైనర్లు, మార్కెటర్లకు ఈ అవార్డులను కేంద్రప్రభుత్వం అందిస్తుందన్నారు. కావున అర్హత గల వారు వచ్చే నెల 20వ తేదీలోగా దరఖాస్తులను నిర్ణీత ప్రొఫార్మాలో బీ1, బీ2లో నింపి మూడు సెట్‌లను హైదరాబాద్‌లోని వీవర్స్ సర్వీస్ సెంటర్‌లో అందజేయాలన్నారు. ఇతర వివరాలకు www.handlooms.nic.in అనే వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

అలాగే జిల్లాలోని చేనేత, మరమగ్గ కార్మికులు, అనుబంధ కార్మికులు వారి వివరాలను టీ నేతన్న యాప్లో ఈనెల 30లోగా విధిగా నమోదు చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పోరేటర్



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ఇటీవల గాంధీభవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి, పీసీసీ కార్యనిర్వహణ అధ్యక్షుల సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగానే శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 55వ డివిజన్‌లోని కాంగ్రెస్ నాయకులు అందరిని కలుపుకొని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, న్యాయవాది శేఖర్‌రావుకు పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘాల ప్రేమ్‌కుమార్, మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి, నాయకులు మేదరబోయిన రవి యాదవ్, గడ్డం శివకృష్ణ, సంఘాల చిట్టిబాటు, సంగాల పరమేశ్, ప్రదీప్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వరంగల్15 (ఎస్సీ) పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్ సూచించారు. శనివారం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్‌ను జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్, 1950 కాల్ సెంటర్ నిర్వహణ, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఉప రిటర్నింగ్ అధికారి (భువనగిరి), అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌లతో కలిసి వారు పరిశీలించారు. సోషల్ మీడియా ద్వారా వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీశారు. పత్రికల్లో, టీవీలలో వస్తున్న వార్తలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అనంతరం కంట్రోల్ రూమ్‌ను సందర్శించి ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీల పని తీరును సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. 1950 కాల్‌సెంటర్‌ను సందర్శించి రిజిస్టర్‌ను పరిశీలించారు. విధులలో ఎలాంటి నిర్లక్ష్యం తగదని సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలనలో డీపీఆర్‌వో శ్రీనివాసరావు, ఈడీఎం దుర్గారావు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో కాడియం కావ్య ప్రత్యేక ప్రార్థన



**ప్రజాపక్షం/ధర్మసాగర్:** హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలములోని కరుణాపురంలో ఉన్నక్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గోన్నా ఇండియా కూటమి అభ్యర్థి డా. కాడియం కావ్య,స్టేషన్ ఘనపూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి శనివారం డాక్టర్ పాల్సన్ రాజు,రెవరెండ్ గోపు జయప్రకాశ్‌రెడ్డి ఆశీర్వచనలు తీసుకున్నారు.ఈసందర్భంగా క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిర డాక్టర్ పాల్సన్ రాజు,రెవరెండ్ గోపు జయప్రకాశ్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమములో కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గోన్నారు.

## సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న బండి సంజయ్



**ప్రజాపక్షం/ కమలాపూర్ :** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ లో సీతారామచంద్రస్వామి రథోత్సవంలో పాల్గొన్నారు. బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రావు పద్మలతో కలిసి కమలాపూర్ విచ్చేసిన బండి సంజయ్ కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాన మంత్రి కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఆలయ పూజారలు ఆశీర్వచనాలు అందుకున్న బండి సంజయ్ ను కలిసేందుకు స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు జైశ్రీరామ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. బిజెపి మండల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన సభ్యుల ఎన్నిక



**ప్రజాపక్షం/కమలాపూర్ :** సాధారణ ఎన్నికలు 2024 మన చట్టసభ అయిన పార్లమెంట్ లో నూతన సభ్యుల ఎన్నిక ఉత్సవం అనే పేరుతో సర్కారు బడిపంతులు కూరపాటి సత్య ప్రకాష్ రావు ఆహ్వాన పత్రికను తయారు చేశారు. సుముహూర్తంగా వచ్చే నెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుందని, వేదిక మీ నివాస ప్రాంతంలో మీ ఓటు నమోదు కాబడి ఉన్న పోలింగ్ కేంద్రం అని, ఈ ఎన్నిక ఉత్సవానికి సంబంధించి ఎటువంటి కానుకలు ఇవ్వరాదని, తీసుకోరాదని పేర్కొన్నారు. ఓటు కలిగి ఉన్న సకల భారత పౌరులు అధిక సంఖ్యలో పాల్గొని మన భవిష్యత్ రూపకర్తలైన ప్రజాప్రతినిధులను ఎన్నుకొనుటలో మీ ఓటు హక్కు వినియోగించుకొని మీ బాధ్యత నిర్వర్తించి ప్రజాస్వామ్య పరిరక్షణకు మీ ఆశీస్సులు అందించవలసిందిగా కోరుతూ బడిపంతులు కూరపాటి రూపొందించిన ఆహ్వాన పత్రిక ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.

## మృతురాలి కుటుంబాన్నీ పరామర్శ



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ గోపాల్‌పూర్ భద్రకాళి నగర్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు పొనుగోటి విద్యానాథ్‌రావు, శ్రీనాథ్‌రావు, హరినాథ్‌రావు తల్లి పొనుగోటి సరళాదేవి అనారోగ్యంతో మృతిచెందగా ఆమె మృతదేహానికి బీజేపీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆరూరి వెంట ప్యాక్స్ ఛైర్మన్ వనం రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మహేందర్, రాజు తదితరులు ఉన్నారు.

## పోలింగ్ బూత్‌ను తనిఖీ చేసిన అధికారులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మేలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని నిడిగొండలో ఏర్పాటుచేస్తున్న మూడు పోలింగ్ బూత్‌లను శనివారం ఎన్నికల స్టేట్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణవీర్ చంద్ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఆమెతోపాటు ఆర్డీవో వెంకన్న, తహశిల్దార్ పురం యుగందర్, స్టేషన్‌ఘనపూర్ ఏసీపీ భీమ్ శర్మలు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిడిఓ



ప్రజాపక్షం/గోవిందరావుపేట: మండలంలోని చల్వాయి గ్రామంలో గ్రామ పంచాయతీ సమీపాన ప్రజల దాహాన్ని తీర్చుట కొరకై ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని ఎంపిడిఓ జవహర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎంపిడిఓ జవహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చ డానికి గ్రామ పంచాయతీ ఏర్పాటుచేసిన చలివేం ద్రాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఇలా అన్ని గ్రామాల్లో ప్రజల దాహం తీర్చ డానికి అందుబాటులో చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఏపిఓ ప్రసూన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందు వలన ప్రజలు మధ్యాహ్నం వేళ ఇంట్ల వద్దనే ఉండాలని, ఎండల వలన వడదెబ్బలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్ర మంలో చల్వాయి గ్రామ కార్యదర్శి భారతి, సాంబయ్య, బిల్ కలెక్టర్, వెంకటేశం, కారోబార్, అటెండర్ సాంబయ్య, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాపక్షం/మనోహరాబాద్: మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం బిఆర్ఎస్ నాయకులంతా కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నాయకులు అంతా కలిసి జై తెలం గాణ, జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకి అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, నాయకులు వీరేష్ గౌడ్, నాయిని నందు గౌడ్, రమేష్ ముదిరాజ్, నరేష్ గౌడ్, మధు గౌడ్, బిక్ష పతి, రవి, శ్రీను, మురళి, బిఆర్ఎస్ పార్టీ కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్నీ పరామర్శ



ప్రజాపక్షం/గణపురం: గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో ఇటీవలె విద్యుత్ షాక్ తో మరణించి న బాషబోయిన రాహుల్ ఇంటికి వరం గల్ జడ్పీ చైర్పర్సన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు రాలు గండ్ర జ్యోతి శనివారం వెళ్ళి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అదే విధముగా కుందూర్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు అలగం మదూకర్ తండ్రి అలగం ఐలయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో వారి వెంట బిఆర్ఎస్ నాయకులు పోలు సాని లక్ష్మీ నరసింహారావు, భాషభోయిన సంతోష్ తదితరులు ఉన్నారు.

# కెసిఆర్ హన్మకొండ పర్యటన విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లిప్రతినిధి: నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష కొరకు ఏర్ప డింది బిఆర్ఎస్ పార్టీ అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షురాలు గండ్ర జ్యోతి గులాబీ జెండా ఆవి ష్కరించి, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్లపు శోభ రఘుపతిరావు, ఎంపీపీ మండల లావణ్య విద్యా సాగర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనా ర్ధన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గండ్ర యువసేన నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/ఏటూరునాగారం: మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన పాపయ్య మృతుడి కుటుంబ సభ్యులను శనివారం పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధన సరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్య క్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండల అధ్య క్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలం, రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఈసం ఇంద్ర తండ్రి ఈసం పాపయ్య అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయ కులు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోర్డినేటర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్య క్షులు ఎండి ఖలీల్ ఖాన్, మండల సహాయ కార్యదర్శి ఈసం జనార్ధన్, మండల ఎస్టీ సెల్ కార్యదర్శి సోనవ కిరణ్, ఈసం రమేష్, మడే సమ్మయ్య, బొగం ముత్తయ్య, ఈసం సారయ్య, ఈసం సమ్మయ్య, ఈసం కన్నయ్య, బట్టు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి



ప్రజాపక్షం/ములుగుజిల్లా ప్రతినిధి: దేశ భవిష్యత్తును నిర్ణయించే పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో ప్రజల ఆర్థిక సమస్యలు చర్చించాలని గత పది సంవత్సరాల నుండి అమలు చేసిన విధానాల పర్యవసానాలు దుష్ఫలి తాలను ఎత్తి చూపాలని ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ప్రజా సంఘాల జేఏసి రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారా యణ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రజల ఆర్థిక, సామాజిక సమస్యల పరిష్కారా నికి, కార్పొరేట్ సంస్థల దోపిడీ వ్యవస్థలకు మధ్యన జరు గుతున్న ఎన్నికలుగా భావించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, కాకతీయ యూనివ ర్సిటీ, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లే శ్వర్, దయ్యాల సుధాకర్, బిసి న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గునిగంటి శ్రీనివాస్‌గౌడ్, న్యాయవాదుల జెఏసి కన్వీనర్, ముంజాల బిక్షపతి గౌడ్, ప్రజా సంఘాల ములుగు జిల్లా అధ్యక్షుడు గూదూరు మహిపాల్‌రెడ్డి, ములుగు జిల్లా జర్నలిస్టుల సంఘం నాయకులు, పాల్గొన్నారు.

## బలరాంనాయక్‌ను విమర్శించే స్థాయి మాలోతు కవితకు లేదు



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: కాంగ్రెస్ మహ బూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయ క్‌ను విమర్శించే స్థాయి మాలోతు కవితకు లేదని కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మాలోతు కవిత ఎంపిగా గెలిచి ములుగు నియోజకవర్గంలో తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని గెలిచిన నాటి నుండి ములుగు వైపు తలెత్తి చూడని మీరు కాంగ్రెస్ పార్టీని మా అభ్యర్థిని విమర్శిస్తారా మీకు మీ కుటుంబా నికి రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస పార్టీ అని మర్చి పోయారా ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని, మా నాయకురాలు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క పోరాటాల ఫలి తంగా ఈ రోజు గిరిజన యూనివర్సిటీ మెడికల్ కళా శాల, ములుగు మున్సిపాలిటీ, మల్లంపెల్లి మండలం సాధించుకున్నామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించిందని, సుమారు రూ.300 కోట్ల నిధులతో రోడ్లు, భవనాలు, సిసి రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు కాంగ్రెస్ నాయకులు పరామర్శ



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు మండలంలోని కొత్తూరు గ్రామంలో జరిగినటువంటి అగ్ని ప్రమాదంలో కస్తూరి ఐలేష్, కస్తూరి నాగార్జున కుటుంబాల ఇండ్లు కాలి బూడిదైపోయాయి. కేవలం వాళ్లు కట్టుబట్టలతో మాత్రమే బతికి బయటపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాలను ఓదార్చి వాళ్ళకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కష్ట సుఖా లలో తోడుగా ఉంటుందని, ఇకపై కాంగ్రెస్ పార్టీ తల పెట్టే ఇందిరమ్మ ఇండ్లు వారికి వచ్చే విధంగా చూస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ములుగు జిల్లా అధ్య క్షుడు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు బానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, సత్తిరెడ్డి, శ్రీనివాస్, నల్లెల భరత్ కుమార్, అధ్యక్షులు నాగరాజు, పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎస్ఐ

ప్రజాపక్షం/ఏటూరు నాగారం: షిరిడి సాయిబాబా ఆలయ అభి వృద్ధికి తన వంతు ఆర్థిక సాహాయం అందజేస్తూ అభివృద్ధిలో భాగ స్వాములవుతూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తు న్నారు. ఏటూరునాగారం ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ షిరిడి సాయి బాబా నూతన కమిటీ ఏర్పడ్డ రోజే దేవాలయ అభివృద్ధి కోసం 5116/ ప్రకటించటం జరిగింది. గత నెల రోజులుగా దేవాల యంలో జరుగుతున్న పనులు మరియు దాతల ఉత్సాహం చూసిన ఎస్సై తన వంతుగా 5116/ కాదు 10116/ఇస్తానని చెప్పి ఇవ్వటం జరిగింది. కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేస్తున్నారు. సహకరిస్తున్న దాతలు అందరికి ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలి



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఓటు చైతన్య కళాయాత్రను శని వారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గం మల్లయ్య మాట్లా డుతూ మంచి సమాజం నిర్మాణం కోసం ఓటుకు నోటు వద్దు, అంబేద్కర్ ఓటు హక్కును కల్పించారు. రహస్యంగా ఓటు వినియో గించే ప్రక్రియ పెట్టారు. మంచిగా ఓటు వినియోగిస్తే ప్రజా స్వామ్యం పరిరక్షించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమాల, అర్జున్, రాజేందర్, సాంబయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలి



ప్రజాపక్షం/బచ్చన్నపేట: అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపట్టిన పనులను ఇరిగేషన్ ఈఈ మంగీ లాల్ తనిఖీ చేశారు. శని వారం మండలంలోని పోచన్నపేట గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా విద్యుదీకరణ, తాగునీరు మరమ్మత్తుల పనులను చేపడతాము న్నారు.తాగునీటి కొరకు పాఠశాలల్లో ఉన్న చేతి పంపులలోనే సబ్ మెర్సిబుల్ మోటార్‌ను బిగించి బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటుచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మరమ్మత్తు పనుల్లో నాణ్యత లోపించకుండా పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, ఇరిగేషన్ ఏఈ హనుమంతు, మండల విద్యాశాఖ ఇంచార్జి అధికారి డీవీఎల్ఎన్ మూర్తి, పాఠ శాల హెచ్ఎం, పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌లను సందర్శించిన సిఐ



ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని గుడికుంట తండా, నర్సిం గాపురం తండాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లను పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి సందర్శించారు. శనివారం మండలంలోని ఆయా పోలింగ్ స్టేషన్లను సందర్శించి గ్రామస్థులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచిం చారు. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడితే సమా చారం అందించాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ సాయి ప్రసన్నకు మార్, సిబ్బంది ఉన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు బియ్యం అందజేత



**ప్రజాపక్షం/కొహెడః** కొహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన ముత్త మల్లయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబానికి కొహెడ మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం వితరణ చేశారు.ఈ సందర్భంగా మండల కురుమ సంఘం అధ్యక్షుడు, ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షులు కోనే శేఖర్ మాట్లాడుతూ మండలంలోని కురుమ కుల బాంధవులు ఎవరు మరణించిన, వారికి మండల కురుమ సంఘం అండగా ఉంటుందన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం సహాయ కార్యదర్శి చిగిరి కొమురయ్య, ఉపాధ్యక్షుడు చుక్క అశోక్, ప్రధాన కార్యదర్శి కూకట్ల శ్రీశైలం,కొమురయ్య, కోశాధికారి ఈరు రాజయ్య,మాజీ ఉపసర్పంచ్ యాద్ అశోక్, సమ్మయ్య, సూరు వెంకటయ్య, రాజమల్లయ్య, కనకయ్య, ఐలేష్,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సంగారెడ్డి ఇన్‌స్పెక్టర్





**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం మద్యాహ్నం సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ భాస్కర్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వందలాది మంది రోగులు ,వారి బంధువులు రావడం జరుగుతుంది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో ఎండ తీవ్రత బాగా పెరగడంతో ఇది గమనించిన సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ బాస్కర్ ప్రజల దాహార్తిని తీర్చారు. ప్రజల దాహార్తిని తీర్చిన సంగారెడ్డి పట్టణ భాస్కర్ ను సంగారెడ్డి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగుల బంధువులు , వాహనదారులు సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ భాస్కర్ తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## ఎస్ఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ..



**ప్రజాపక్షం/బెజ్జంకి:** రానున్న పారమెంట్ల్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని వివిధ ప్రదేశాల్లో స్థానిక పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టి శనివారం రూ.1,06,140 నగదును స్వాధీనం చేసుకోని ఫ్లయింగ్ స్క్వాడ్ టీంకు అందజేసినట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

### చిన్నపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి

# హింసకు గురి చేస్తే చట్టరీత్యా శిక్షి




**ప్రజాపక్షం/నర్సాపూర్ః** స్థిరాస్తులు కొనుగోలు చేసినప్పుడు రిజిస్ట్రేషన్ తప్పనిసరి స్థిరాస్తులు తెల్ల కాగితాలపై, బాండ్ పేపర్ పై ఒప్పందం చట్టరీత్యా చెల్లెవు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ న్యాయమూర్తి కే.అనిత జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి వారిని దండించినట్లయితే చట్టరీత్యా శిక్షించబడతారన్నారు. స్థిరాస్తులను కొనుగోలు అమ్మకాలు జరిపినప్పుడు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అన్నారు. తెల్ల కాగితాలపై స్థిరాస్తులు కొనుగోలు అమ్మకాలు జరప వద్దన్నారు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. భార్యాభర్తల మధ్య విభేదాలు పెంచుకొని దాంపత్య జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. ఇటీవల తరచూ భార్యాభర్తల మధ్య గొడవతో తగు న్యాయం నిమిత్తం మండల్ లీగల్ సర్వీస్ కమిటీని ఆశ్రయిస్తున్నారు. కుటుంబపరమైన సమస్యలు ఏదైనా తలెత్తినప్పుడు సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకునే దిశగా ప్రయత్నాలు చేసి కలిసిమెలిసి ఉండాలి అన్నారు. అనంతరం లీగల్ సర్వీస్ బెంచ్ ద్వారా పలు పి ఎల్ సి కేసులను పర్సు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1) బి. స్వరూప రాణి (లీగల్ సర్వీస్ న్యాయవాది) 2) ఆర్. శ్రీనివాస్ రెడ్డి( సీనియర్ న్యాయవాది) 3) పుష్ప రాజ్ (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నర్సాపూర్) మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది, కోర్టు సిబ్బంది కోర్ట్ పోలీస్ కానిస్టేబుల్స్, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కడియం కావ్య విజయం తథ్యం



**ప్రజాపక్షం/పర్వతగిరి:** వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజయం తథ్యమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండలాధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని అన్నారం షరీఫ్ ఎంపీటీసీ పరిధిలోని అన్నారం, పెద్దతండా, దూపతండా, మోత్యాతండా, రావూర్ గ్రామాల ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం అన్నారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్యకు అత్యధిక మెజార్టీ అందించాలన్నారు. కడియం కావ్య పర్వతగిరి ఆడబిడ్డ అని, తన తండ్రి మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి 40 ఏళ్ల నుంచి జిల్లా అభివృద్ధికి కృషిచేసి తనదైన ముద్ర వేశారన్నారు. మండల కేంద్రంలో కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులు వెచ్చించి ప్రభుత్వ పాఠశాల, రిజర్వాయర్, సంక్షేమ గురుకులాలు, మార్కెట్, జిల్లా నలుమూలలకు వెళ్లడానికి డబుల్ రోడ్లు తీసుకొని వచ్చారన్నారు. ఉన్నత చదువులు చదివి కడియం కావ్య తన తండ్రి బాటలో నిస్వార్థంగా ప్రజా సేవా చేయడానికి ముందుకు వచ్చారని ఆమె విజయానికి కార్యకర్తలు కృషి చేసి ఆశీర్వదించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పోరేటు సంస్థల కొమ్ము కాస్తూ కర్షకులకు కార్మికులను పట్టించుకోకుండా ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తుందని, మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను విడగొట్టి అధికారం కోసం కుటిల పన్నాగాలు పన్నుతుందని, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పి దేశాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యం



**ప్రజాపక్షం/కొహెడః** దేశం మరింత అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యం అని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి అన్నారు.కొహెడ మండల పార్టీ అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం అధ్యక్షతన కొహెడ మండల పార్టీ కార్యాలయంలో శనివారం శక్తికేంద్రాల ఇంచార్జీలు బూత్ అధ్యక్షులతో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా గుర్రాల లక్ష్మారెడ్డి హాజరైన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ గెలుపే లక్ష్యంగా పెట్టుకోవాలని, ప్రచార కార్యక్రమాల షెడ్యూల్ రూపకల్పనను కార్యకర్తలకు నిర్ధేశించారు.దేశానికి మోదీ కరీంనగర్‌కు బండి ఎంత అవసరమో ప్రజలకు ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య, శక్తికేంద్రాల ఇంచార్జీలు రామంచ రాంచంద్రరెడ్డి, దామోదర్, హరిదాస్, రజినీకాంత్, తిరుపతి, వేంకటేశ్వర్లు, శేఖర్, సత్యనారాయణ, కిష్టారెడ్డి, కరుణాకర్, సతీష్, గిరిధర్, వేంకటేష్, నగేష్, సాగర్, రాములు, అమర్‌రెడ్డి, రమేష్, మధుసూదన్, వెంకటస్వామి, పర్శరాములు, పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** రాజ్యాంగాన్ని కాపాడుకుందాం పూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరుట్ల శివ అన్నారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో జాతీయ మాల మహానాడు నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడే రాజకీయ పార్టీకి మా మద్దతు ఉంటుందని వారు తెలియజేశారు. మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు నిర్డీ ఇమ్మానియేల్, యూత్ విభాగం మెదక్ జిల్లా అధ్యక్షులు నరేష్, నర్సాపూర్, కౌడిపల్లి మండలాల అధ్యక్షులు కుమార్, ఆనంద్, మాల మహానాడు నాయకులు యాదగిరి, లింగం, అనిల్, నారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మతస్తుల వాహనం బిజెపి ప్రచార రథం

### ఇది మత సామరస్యానికి నిదర్శనం




**ప్రజాపక్షం/నెక్కొండః** ప్రస్తుత భారతదేశంలో బిజెపి ప్రతిపక్ష పార్టీలు, కొందరు వ్యక్తులు కొన్ని సంస్థలు ఇది ఒక మతతత్వ పార్టీ అంటు మిగతా మతాల వారిని రెచ్చగొడుతున్న దృశ్యాలు, జరుగుతున్న సంఘటనలు, నిత్యం మనం చూస్తూనే ఉన్నాము. ఈ సంఘటనలకు విరుద్ధంగా మానుకోట బిజెపి పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేస్తున్న అజ్మీర సీతారాంనాయక్ ప్రచార రథం ఒక క్రిస్టియన్ మతానికి చెందిన వాహనాన్ని కిరాయి తీసుకొని నడిపిస్తున్న దృశ్యం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో కనిపించింది. దీనితో ప్రజలందరూ పరిపరి విధాలుగా చర్చించుకుంటున్నారు. ఇది కథ మత సామరస్యానికి నిదర్శనంటూ ఎవరండి భారతీయ జనతా పార్టీని మతతత్వ పార్టీ అన్నది అంటూ చర్చించుకుంటున్న ప్రజలు, మతతత్వ పార్టీ అంటున్నారే ఇక్కడ లేదు. కదా వేరే మతాలకు చెందిన వాహనాన్ని కిరాయి తీసుకోవడం మన సామరస్యానికి నిదర్శనం కాదా అంటూ చాలా మంది ప్రజలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రతిపక్షాలపై దుమ్ము ఎత్తిపోస్తున్నారు. ఆపైన సీతారాం నాయక్ ఫోటో కమలం పువ్వు గుర్తు ఉండడం అందరిని ఆలోచనలో పడేలాగా గురి చేసింది.

## ఎంపీగా కడియం కావ్యని భారీ మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/కొడకండ్ల:** కాంగ్రెస్‌పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పిలుపునిచ్చారు. శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సి రాజేందర్‌రెడ్డిల ఆదేశానుసారం సిరిసిల్ల రాజయ్య మండలంలో సమీక్ష నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్దే కడియం కావ్యని ఎంపీగా భారీమెజార్టీతో గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు సురేష్ నాయక్, రాజేష్ నాయక్, రోజా, సురేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు వెంకట్రామ్, రవీందర్ నాయక్, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

## హాజరు తక్కువ ఉన్న సింగరేణి కార్మికులకు కౌన్సెలింగ్

**ప్రజాపక్షం/గణపురం:** గణపురంలో సింగరేణి కేటీకే 8 ఇంక్లైన్ గనిలో తక్కువ హాజరు ఉన్న గైహాజరు అయిన ఉద్యోగుల కు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మేనేజర్ భానుప్రసాద్,వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ,ఓఎస్ కిరణ్,పిట్ సెక్రటరీలు ఎల్ శంకర్,రాజేష్ పాల్గొని ఉద్యోగుల సంక్షేమం పట్ల సంస్థకు ఉన్న నిబద్ధతను గురించి తెలిపారు. సింగరేణి ఉద్యోగులు గైహాజరు కాకుండా సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు

# అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**కాంగ్రెస్ ప్రభుత్వంలోని అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణ రావు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతతత్వాలను విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బిజెపికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈనెల 30న భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారని, రేగొండ లో జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభకు సుమారు 70 వేల మంది హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్యుఐ, సింగరేణి కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. భూపాలపల్లి, పరకాల రెండు నియోజకవర్గాల పర్యటనలో భాగంగా రేగొండ మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెలిచిన నుండి మొదటిసారిగా నియోజకవర్గంలోకి రానున్నారని పెద్ద ఎత్తున రేవంత్ రెడ్డికి స్వాగతం పలకడం జరుగుతుందని తెలిపారు. గత బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు 10 సంవత్సరాలలో ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వంలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకున్నారని, కేంద్రంలో రైతుల నల్ల చట్టాలను తెచ్చి ఎంతోమంది చావుకు బిజెపి కారణమైందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను నెరవేర్చిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ప్రవేశపెట్టిందని ఎన్నికల కోడ్ అనంతరం మిగిలిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. అలాగే ఆగస్టు 15 న రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి, బీఆర్ ఎస్ పార్టీలకు ఓటుతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని, వరంగల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య ను అధిక మెజారిటీతో గెలిపించాలని సత్యనారాయణ రావు కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, పిసిసి సభ్యుడు చల్లూరి మధు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కాసర్ల అశోక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు రామ్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, అప్పం కిషన్, దాట్ల శ్రీనివాస్, బట్టు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిమి సంహారక మందు సేవించి వ్యక్తి మృతి..



**ప్రజాపక్షం/బెజ్జంకి:** క్రిమి సంహారక మందు సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.పోలీసుల తెలిపిన వివరాల మేరకు కోరుకొప్పుల సత్తయ్య (50) తన ఇల్లు,ట్రాక్టర్ పైన ఉన్న లోన్‌లను తర్చుడానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో మనస్థాపానికి గురై వ్యవసాయ బావి వద్ద క్రిమి సంహారక మందు సేవించగా గమనించిన కుటుంబ సభ్యులు సిద్దిపేట ఆసుపత్రికి,పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి నీమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.మృతుడికి భార్య శోభ,ముగ్గురు కుమారులున్నారు.మృతుడి కుమారుడు కోరుకొప్పుల హరీష్ ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

## పొన్నాలలో ఎల్లమ్మ సిద్దోగం బోనాలు..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో ముడు రోజుల పాటు ఎల్లమ్మ సిద్దోగం,బోనాల వేడుకలు జరుగనున్నాయని ఈ నెల 27న కళ్యాణ ఉత్సవాలు,28న పోచమ్మ బోనాలు,29న పుట్టకు ధని పోయడం,ఎల్లమ్మ బోనాలు,30న అమ్మవారి నాగవల్లి ఉత్సవాల ముగింపు కార్యక్రమం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పొన్నాల గౌడ సంఘం అధ్యక్షులు సాదుపల్లి శివ ప్రసాద్ గౌడ్ శనివారం తెలిపారు.ఈ సంధర్భంగా మాజీ మంత్రి ఎంఎల్ఏ తన్నీరు హరీష్ రావునుకలిసి ఉత్సవాలకు హజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేసినట్లు వారు తెలిపారు.

## మిట్ట మధ్యాహ్నం ఇంటిలో దొంగతనం

**ప్రజాపక్షం/ సదాశివపేట :** సదాశివపేట పట్టణ పరిధిలోని గొల్లకేరిలో నివాసం ఉంటున్న బొల్శట్టి మల్కాయ్య, తండ్రి కీ.శే. లక్ష్మయ్య నివాసం క్యాసారం గ్రామం మోమింపేట మండలం, అను అతడు తన నూతన గృహ ప్రవేశం ఉన్నందున సాదాశివపేట పట్టణంలో గల హనుమాన్ నగర్‌లో వెళ్లగా గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళం పగుల గొట్టి బీరువాలో మేస్త్రీకి ఇద్దామని ఉంచిన రూ. 2,90,000 లు నగడు ఒక తులం బంగారు కమ్మలు ఒక జత 6 తులాల వెండి పట్టగొలుసులు , వెండి కుంకుమ, పెట్టెలు ఇక జత దొంగలించాకుని పోయానారని పిర్యాదు చేయగా ఎం మహేష్ గౌడ్ సదాశివపేట ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నారు.

## ప్రతి డిపోలో రూ. లక్ష అదనపు ఆదాయమే లక్ష్యం

**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధిః** ప్రతి రోజు ప్రతి డిపోలో రూ లక్ష ఆదనపు ఆదాయమే ఉద్యోగుల లక్ష్యం కావాలని ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఈడీ పురుషోత్తం నాయక్ సూచించారు. సంగారెడ్డిలోని ఆర్టీసీ డిపోలో రీజయన్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు పురస్కారాలను అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఈడీ పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ ప్రతి డిపోలో రోజు రూ. లక్ష ఆదనపు ఆదాయం తీసుకురావడం ద్వారా ఉద్యోగుల జీతాలకు అదనపు బారం పడకుండా లక్షే లక్ష్యం కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రతి కండక్టర ,డైవర్,ట్రీప్‌లో రూ. 100 నుంచి 1000 వరకు అదనంగా కలెక్షన్ తీసుకురావాలని కోరారు. గ్రాండ్ హెల్త్ చాలెంజ్‌ను అందరు ఉద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం మూడో, నాల్గో ,త్రైమాసికలో భాగంగా ఆవార్డులో తీసుకున్న ఈడీ మెమోంటో ,శాలువాలతో సత్కరించి క్యాష్ ఆవర్డులను అందజేవారు. డిపోలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 20 డ్రైవర్లు ,ఆరుగురు టీం డ్రైవర్లు, 14 మంది కండక్టర్లు ,10 గ్యారేజ్. మెకానిక్ ,10 మంది అద్దె బస్సుల డ్రైవర్లను ఈడీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం. ప్రభులత , డిప్యూటీ ఆర్ఎంలు దైవాదీనం ,జ్యోత్స్న సంగారెడ్డి డిఎం ఉపేందర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

## మోదీ నాయకత్వమే దేశానికి శ్రీరామరక్ష



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** భారతదేశాన్ని ప్రపంచంలోనే సంపన్న దేశంగా చేయాలనే తపన, దేశానికి దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడాలంటే మోదీ నాయకత్వమే దేశానికి శ్రీరామరక్ష అని భువనగిరి బీజేపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శనివారం మండలంలోనికొన్నె, సాల్వాపూర్, లింగంపల్లి, బచ్చన్నపేట, కట్కూర్ గ్రామాలలో ఆయన పర్యటించారు.కావున భువనగిరి ఎంపీగా తనను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామ పంచాయితి పాలన కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నడుస్తుందన్నారు. త్వరలోనే జనగామ ప్రాంతానికి హైవే రింగ్‌రోడ్డు, మెరుగైన అభివృద్ధి కేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. పద్మశాలీలకు బచ్చన్నపేటలో మినీ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు బీజేడా బీరప్ప, జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, నాయకులు సద్ది సోమిరెడ్డి, మండల పార్టి అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, నాగేష్, బంగారు మహేష్, నరేందర్, బాలరాజు, వెంకటేష్, కృష్ణమూర్తి, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులే చలవేంద్ర ఏర్పాటు చేయడం అభినందనీయం



**ప్రజాపక్షం/చిట్యాల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో ని సీనియర్ జర్నలిస్టులు కీర్తిశేషులు కొత్తూరు రాంరెడ్డి, మాస్ రాజయ్యల జ్ఞాపకార్థం శనివారం చిట్యాల ప్రెస్ క్లబ్ ఆవరణంలో చిట్యాల జర్నలిస్టులు అందరూ కలిసి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని భూపాలపల్లి నియోజకవర్గ ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు శనివారం ప్రారంభించారు. అనంతరం ఎంఎల్ఏ జిఎస్ఆర్ మాట్లాడుతూ ఈ వేసవి ఎండలలో ప్రజల దహార్దిని తీర్చేందుకు గత 30 సంవత్సరాలుగా విలేకరి వృత్తిలో కొనసాగి మరణించిన కొత్తూరి రాజిరెడ్డి, మాస్ రాజయ్యల జ్ఞాపకార్థం చిట్యాల లోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎక్కడలేని విధంగా చిట్యాల విలేకరులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,చింతల రమేష్, సలహాదారుడు పుల్ల రవితేజ, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపల్లి రాము,ఉపాధ్యక్షుడు కాత్రేవుల ఐలయ్య యాదవ్, కార్యదర్శి చింతల మహేందర్, వర్మ కోశాధికారి వెల్దండి సత్యం, సహాయ కార్యదర్శి గుర్రం శంకర్,కార్యవర్గం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి దీప్‌దాస్ మున్షికి సన్మానం



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా నాగులబండవద్ద రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీప్‌దాస్‌మున్షిని సిద్దిపేట నియోజక వర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలన్నారు. ఇందుకోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రణాళిక బద్దంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలు, రాహుల్ గాంధీ హామీనిచ్చిన పాంచ్‌న్యాయ్ పథకాలను కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆకాంక్షించారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం సమిష్టిగా కృషిచేయాలన్నారు. ఎన్నికల హామీలను తప్పకుండ అమలు చేస్తామన్నారు.ఆగస్టు 15 లోగ రైతురుణమాఫీ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అత్తుఇమామ్, శంకర్, పూజల గోపికృష్ణ,నాయిని నర్సింహరెడి దాస అంజయ్య పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పరిషత్ అభివృద్ధికి సహకరించాలని హరీష్‌రావును కోరిని బ్రాహ్మణ పరిషత్ పెద్దలు



**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి:** సిద్దిపేట బ్రాహ్మణ పరిషత్ అభివృద్ధికి సహకరించాలని బ్రాహ్మణ పరిషత్ పెద్దలు మాజీ మంత్రి హరీష్‌రావు మర్యాద పూర్వకంగా కలసి కోరారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ బ్రాహ్మణ బంధువు కెసిఆర్ అన్నారు. దేశంలో తొలి బ్రాహ్మణ సదనం సిద్దిపేటలో అన్నారు. బ్రాహ్మణుల అందరి ఆశీస్సులు ,దీవేనలే రాష్ట్రం ఏర్పాటు, సుపరిపాలన అన్నారు. సిద్దిపేట స్ఫూర్తితోనే బ్రాహ్మణ సదనం నిర్మాణం అయిందన్నారు. రాష్ట్రంలో యాదాద్రితో పాటు అనేక ఆలయాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అంతకు ముందు సిద్దిపేటరూరల్ మండలం చిన్న గుండవెల్లి మహంకాళీ దేవాలయం వార్షికోత్సవం మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దుర్గా అమ్మవారి వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నారాయణరావుపేట మండలం మల్యాల, బిక్కబండ గ్రామాల్లోని పెద్దమ్మ వార్షికోత్సవంలో హరీష్ రావు పాల్గొని పూజలు చేశారు.

## ముదిరాజ్‌ల మద్దతు బిఆర్ఎస్‌కే



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థికే ముదిరాజ్‌ల మద్దతు ఉంటుందని త్వరలోనే ముదిరాజ్‌ల సమ్మేళనం నిర్వహిస్తామని మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,లీగల్‌సెల్ కార్యదర్శి కొట్టాల యాదగిరి ముదిరాజ్ అన్నారు. శనివారం జగదేవ్‌పూర్‌లో ముదిరాజ్ సంఘం నేతలతో కలిసి సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాడానికి వారంత ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ముదిరాజ్‌ల ఆత్మ గౌరవం కోసం భవనాల నిర్మాణానికి రూ. 5 కొట్లు కేటాయించిన ఘనత కెసిఆర్‌దేనని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నర్సింలు, సత్యం, రవి, చందు,భాస్కర్, కరుణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి వస్తే రిజర్వేషన్లు రద్దు ఖాయం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేయడం ఖాయమని కాంగ్రెస్ వరంగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. అందుకే ఆ పార్టీని ఓడించాలి, ఇండియా కూటమి అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే తప్పక భువనగిరిలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. శనివారం జనగామలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ జరిగింది. అంతకు ముందు కాంగ్రెస్ కార్యాలయం నుండి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వయించారు. ఈ కార్నర్ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ యువకులకు అవకాశం ఇస్తున్నాడన్నారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కోమటిరెడ్డి కుటుంభం అండ ఉందని, జనగామలో భారీ మెజార్టీ ఇవ్వాలన్నారు. గతంలో ఐదేండ్లు ఎంపిగా పనిచేసిన బిజెపి అభ్యర్థి ఏం వెలగబెట్టాడని మండిపడ్డారు. దేశ సంపదలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేస్తుందన్నారు. అలాంటి వారిని ఓటు వేయొద్దని, కేంద్రంలో ఇండియా కూటమిని గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డిది దొంగ గెలుపన్నారు. దొంగ ఓట్లతో గెలిచిన వ్యక్తికి బుద్ధి చెప్పాలంటే జనగామలో కాంగ్రెస్ అత్యధిక మెజార్టీ రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి నాగపురి రాజలింగం, టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులురాలు భవనా రెడ్డి, వై సుధాకర్, లింగాజీ, కంచె రాములు, మేడ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగా కళ్యాణి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర తదితరులు పాల్గొన్నారు. .

## అఖిల్ యాదవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండల కేంద్రానికి చెందిన ఐఎఎస్‌గా సెలెక్ట్ అయిన బుద్ది అఖిల్ యాదవ్‌ను శనివారం రోజున కొండపాకలోని అతని నివాసంలో ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి కలిసి అతనికి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు అఖిల్ యాదవ్‌ను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలను చేరుకోవాలని కోరారు.పేదరికంలో పుట్టి ఐఎఎస్‌గా సెలెక్ట్ అయి అఖిల్ యాదవ్ కొండపాక మండల పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్రా భాస్కర్ రెడ్డి, కొండపాక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్రా రాంచంద్రరెడ్డి, వర ప్రసాద్, పిఆర్‌టియు నాయకులు వెంకటరమణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో మెరిసిన వివేకవర్ధిని విద్యార్థులు

**ప్రజాపక్షం/కేసముద్రం:** ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ పూర్వ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శనివారం సన్మానించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో పాఠశాలకు చెందిన చెరుకు యశ్వంత్ 466, కే. రాజు 464, ఎం. సుప్రీంతేజ్ 464, ఎం. రాహిత్య వర్షిని 463, ఐ. అశ్విని 463, బి.నందన్ 462, ఎస్. ధన లక్ష్మి 461, ఎస్. ఆదిత్య 456 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో పోతుగంటి శృతి 987 మార్కులు, ఎస్వీఎస్ శ్రీ చరణ్ 984, బి.రక్షిత 974, కే. వెన్నెల 971లతో రాష్ట్రస్థాయి మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలీసు కార్యాలయంలో సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నిక ల దృష్ట్యా శనివారం జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డి నందు జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా అధికారులు ,సిబ్బంది 24"7అందుబాటులో ఉండాలని సూచించారు. తమ ఏరియాలో గల పోలింగ్ రూట్స్ పోలింగ్ లోకేషన్స్ తెలిసి ఉండాలన్నారు. అధికారులు సిబ్బంది వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమన్వయం కలిగి ఉండి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి కృషి చేయాలన్నారు.జిల్లాలో ఏలాంటి అక్రమాలకు తావులేకుండా చెక్ పోస్టులు నిర్వహణ ఉండాలని సూచించారు. ఎన్నికలను ప్రభావితం చేసే ఏ ఇతరములు అక్రమ రవాణా జరిగిన జిల్లా ప్రజలు నేరుగా జిల్లా పోలీసులకు ,సి విజిల్ కు సమాచారం అందించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని హాసినిని అభినందించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఇంటర్ ఫలితాల్లో మండలంలోని నాగారం గ్రామానికి చెందిన హాసిని గౌతమ్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి. ఈ సంవత్సరం ఇంటర్ బైపీసీలో రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల పరిధి నుంచి మొదటి స్థానం సంపాదించడం చాలా గర్వకారణం అని అలాగే రాబోయే రోజుల్లో మరింత ఉన్నత విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున నా తరఫున ఉన్నత విద్య కోసం అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. అనంతరం గౌతమ్ జూనియర్ కళాశాల యాజమాన్యానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి, కళాశాల డైరెక్టర్లు సందరాజు, సంతోష్, మంతెన బిక్షపతి, గొట్ల లక్ష్మణ్, బండి పరశురాం, మల్ల ధనుంజయ్, అంబిర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపికి ఓటు అడిగే అర్హత లేదు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, మలోత్ కవిత ఎంపీ గా గెలిచి ములుగు నియోజక వర్గం లో తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదు అని గెలిచిన నాటి నుండి ములుగు వైపు తలెత్తి చూడని మీరు. కన్నాయి గూడెం లో మాట్లాడటం విడురంగ ఉంది అన్నారు. వరదలు వచ్చినపుడు ని మొఖం గ్రామీణ ప్రాంతం ఎక్కడ కనపడింది. ప్రభుత్వం వచ్చి 4 నెలలు అవుతుంది ఈలోపు ఎన్నికలు కోడ్ వచ్చింది. 5 గ్యారంటీలు అమలు చేయడం జరిగింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ నీ మా అభ్యర్థిని విమర్శిస్తారా మీకు మీ కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని మర్చిపోయారా ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి మా నాయకులు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పోరాటాల ఫలితంగా ఈ రోజు గిరిజన యూనివర్సిటీ మెడికల్ కళాశాల, ములుగు మున్సిపాలిటీ, మల్లంపెల్లి మండలం సాధించుకున్నాం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మంత్రి వర్యులు సీతక్క ప్రత్యేక దృష్టి సారించింది. సుమారు 300 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు భవనాలు, సీసీ రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు గుడ్ల దేవేందర్, లాలయ్య, నర్సింహారావు, ఖాలీల్, ఎల్లయ్య, సులేమాన్, గంపల శివ, గోపాల్, రంజిత్, పోగా నాగరాజు, మధు, శ్రీనివాస్, అక్షిత్, గద్దల నవీన్, సాయి, రాధిక, భాగ్య, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ బిజెపిదే అధికారం

**ప్రజాపక్షం/కొడిపల్లి:** ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత పది సంవత్సరాలు కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేసి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను విస్మరించి అభివృద్ధిలో తెలంగాణ వెనుకబడిందని మెదక్ పార్లమెంట్ ఎంపీ బిజెపి పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు ఎద్దేవా చేశారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడిపల్లిలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కాజీపేట రాకేష్ అధ్యక్షతన స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగులో రఘునందన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శూన్యమని అక్రమార్జనే ధ్యేయంగా పాలన కొనసాగించారని పేదోడిని మాత్రం రెండు పార్టీలు గుర్తించలేదని అన్నారు. మదన్ రెడ్డి సునీత రెడ్డిలు, తమ ఉనికి కోసం పార్టీలు మారుతున్నారని ప్రజల గోడును మాత్రం విస్మరించి వాళ్ళిద్దరు మాత్రం బాగుపడుతున్నారని దుయ్యబట్టారు. మరోసారి మోడీ కి అవకాశం ఇస్తే భారత్ మరింత అగ్రగామి దేశంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మురళి యాదవ్, గోద రాజేందర్ కాజీపేట రాజేందర్, రమణ, సురేష్, లింబాద్రి, చంద్రశేఖర్ కృష్ణ పటేల్ అశోక్ యాదవ్ వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు మహిళలు తరలివచ్చారు.

## అభివృద్ధి చేసిన: ఆదరించండి



**ప్రజాపక్షం/టేక్మాల్ :** అందోల్ నియోజకవర్గం లో టేలో జెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. అంతకుముందు బిబి పాటిల్ అల్లాదుర్గ్ లో ఈ నెల 30న ప్రధాని మోదీ పాల్గొనే విశాల్ జన సభ వేదిక, పార్కింగ్, సభ ప్రాంగణం ను పరిశీలన చేశారు. చౌటకూర్ మండలం వెండికోల్ గ్రామం, జోగిపేట పట్టణం, లో ఎన్నికల ప్రచారం చేపట్టారు.జోగిపేట్ లో మహాత్మా బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిబి పాటిల్ మాట్లాడుతూ, దేశంలో ప్రజలు బిజెపి కి బ్రహ్మరథం పడుతున్నారు అని పేర్కొన్నారు. ప్రపంచంలో దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన మోడీకి ప్రజలు మరోసారి పట్టంకడుతారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని ఎద్దేవా చేశారు. భవిష్యత్ బాజాపా దే నని బిబి పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ను ఈ పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని, ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్ గుప్త నాయకులు శ్యామయ్య, రెడ్యానాయక్ సిద్ధిరములు ఎల్లుపేటరాజు పవన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ 24వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షురాలు,మాజీ ఎంఎల్ఎ పద్మాదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎంఎల్ఎ సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శేరీ సుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం దేశానికే ఆదర్శమన్నారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేశామని, కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ చూసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ శశిధర్ రెడ్డి,జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, ,మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్, హవేలి ఘనపూర్, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి పట్లోరి రాజు, కౌన్సిలర్లు కృష్ణ రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, జయరాజ్, కిషోర్, బట్టి లలిత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, నాయకులు కృష్ణ గౌడ్,సోములు, కిష్టయ్య, కిషన్, మాయ, మల్లేశం, చంద్రకళ రవి, శ్రీకాంత్, జుబేర్, శంకర్, బాలరాజు, గట్టెష్, నగేష్,శ్రీనివాస్, జగదీష్, కిరణ్, మండలాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలపై ఉక్కు పాదం మోపుతున్న బిజెపిని ఓడిద్దాం



**ప్రజాపక్షం/కేసముద్రం:** కార్మికులు సాధించుకున్న చట్టాలపై ఉక్కు పాదం మోపుతున్న బిజెపిని ఓడిద్దామని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, 138వ మేడే వేడుకలను జయప్రదం చేయాలని అన్నారు. సంఘటిత, అసంఘటిత రంగా కార్మికులు అనేక సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. కార్మిక హక్కులను, చట్టాలను అనేక పోరాటాల ద్వారా సాధించడం జరిగిందని ఆ చట్టాలను సంస్కరణ పేరుతో పాలకవర్గాలు కాలగర్భంలో కలపాలని చూస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి, కార్మిక చట్టాలను మార్పు చేసి కార్మికుల శ్రమను కేంద్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందన్నారు. కార్మికులు విరోచిత పోరాటం ద్వారా, అనేక త్యాగాలు చేయడం వలన 8 గంటల పని దినాలను సాధించుకోవడం జరిగిందని, కార్మిక అమరవీరుల త్యాగాలను కించపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్పు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే, రక్షణ, బీమా తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్, పెట్టుబడుదారులకు అమ్మడం సిగ్గుచేటు అన్నారు. దేశ ప్రజలకు చెందాల్సిన సహజ సంపదను ఒక్క శాతం ఉన్న ధనవంతులకు అప్పజెప్పడం ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పును పెడచెవిన పెట్టడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, హమాలి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం, సామాజిక భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేయడం మానుకోవాలని, కార్మిక చట్టాలను రద్దు చేయకుండా పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు .రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.